రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ అరుణ్ జైట్లీ గారి వ్యాసం:

ఫిబ్రవరి 5, 2014

# మతతత్వ హింస బిల్లును ప్రవేశ పెట్టేందుకు నేనెందుకు వ్యతిరేకం?

**-అరుణ్ జైట్లీ**

రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు

హోం మంత్రి శ్రీ సుశీల్ కుమార్ షిండే ఈ రోజు మతతత్వ హింస నిరోధక (న్యాయం, నష్ట పరిహారంకు తావిచ్చే) బిల్లు, 2014 ను సభలో ప్రవేశ పెట్టేందుకు అనుమతి కోరారు. ఆ చట్టాన్ని చేసేందుకు పార్లమెంటుకు అధికారంలేదు అనే వాదనతో, ఆ బిల్లును ప్రవేశ పెట్టడానికి నేను ఆక్షేపణ తెలిపాను. రాజ్యాంగంలోని ఏడవ షెడ్యులులో పొందుపరిచిన శాసన సంబంధిత అంశాలను ఉదహరిస్తూ వాటిని వ్యతిరేకించాను. ఏడవ షెడ్యులులోని రెండవ జాబితా రాష్ట్రాల పరిదికి సంబంధించినది. వాటిలో మొదటిది, ప్రజా క్రమబద్ధతకు సంబంధించినది. రెండవ అంశం పోలీసులకు సంబంధించినది, 41వ అంశం రాష్ట్రములో ప్రజా సేవలకు సంబంధించినది. అవన్నీ పూర్తిగా రాష్ట్రాల పరిదిలో ఉన్న అంశాలు. కేంద్ర శాసన సభకు ఈ అంశాలపై చట్టాలు చేసే అధికారము లేదు.

ఈ బిల్లు ఇప్పుడు ప్రతిపాదించిన విధంగా అయితే క్రొత్త నేరాలను సృష్టిస్తున్నది. ఇది కొన్ని ప్రాంతాలను కల్లోలాలకు లోనయిన ప్రాంతాలుగా ప్రకటించగలిగిన అంశాన్ని చర్చిస్తున్నది. అది మతతత్వ హింసకు సంబందించిన కార్యకలాపాలను నిరోదించేందుకు తీసుకోవలసిన చర్యలను ఆదేసిస్తున్నది. దానిలో ఒక అధ్యాయం బహిరంగ క్రమబద్ధత గురించి ప్రస్తావిస్తున్నది. అది నష్ట పరిహారం, రాష్ట్ర ప్రభుత్వ అధికారులపై చర్యలు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులపై వారికి విధించాల్సిన శిక్షల గురించి ప్రస్తావిస్తున్నది. ఇవి అన్నీ పూర్తిగా రాష్ట్ర కార్యనిర్వాహకుల పరిదిలో ఉన్న అంశాలు. కేంద్ర న్యాయ శాఖా మంత్రి చెప్పేది ఏమిటంటే ఆ అధికారాలన్నీ రాష్ట్ర కార్యనిర్వాహకుల పరిదిలోనే ఉంచడంవలన సంయుక్త పాలనా విధానాలకు భంగం కలుగదు, అని. శాసన పరిది అధికారాలకు, కార్యనిర్వాహకుల పరిదికి స్పష్టమయిన బేధం ఉన్నదని నా వాదన. శాసన పరిదిలో చట్టంచేసే అధికారం ఉంటుంది. చట్ట పరిదిలో చేపట్ట వలసిన చర్యలు కార్యనిర్వాహకుల అధికారములో ఉన్నఅంశం. ఆ అంశాలపై చట్టాలు చేసే అధికారం లేదనేది నా

ఆక్షేపణ. కేంద్రం చట్టం చేయడము ద్వారా రాష్ట్ర అధికారులకు మరిన్ని అధికారాలను కట్టబెడుతున్నాము అనడం సమంజసం కాదు, ఎందుకంటే రెండవ జాబితా లోని ఒకటి, రెండు, 41వ అంశాలు మొదటినుండే కేంద్రం పరిదిలో లేని అంశాలు. అన్నీ ప్రతిపక్ష పార్టీలూ బీజేపి అభిప్రాయంతో ఏకీభవించాయి. అందువలన ఈ బిల్లును ప్రస్తుతానికి ఆపడము ద్వారా సరైన నిర్ణయం తీసుకొన్నారు.

★★★★★